రాగం :		తాళం :		గానం :
రచన : వారణాసి నాగలక్ష్మి		సంగీతం : కె. రామాచారి

# 32. చెలీ

ప॥ చెలీ నీ చిరునామా కావాలి నాకు చెప్పమ్మా
సఖీ నీ స్నేహంకోసం చేయిచాచి వేచానమ్మా ॥ చెలీ ॥

చ॥1 నీ కనుల లోతుల్లోనా నింగితాను దాగుంది
నీపెదవి అగుణమలోనే సందెపొద్దు నిలిచింది
సకల జగతి నీలోపలనే సడిచేయక ఒరిగింగి
సౌహార్ధ్రం వెన్నెల వెలుగై నిన్ను ఆవరించింది ॥ చెలీ ॥

చ॥2 నీ కురుల కారుమేఘం పసిడిమెరుపు మెరిసేను
నీ కనుల స్నేహ భావం వర్షమై కురిసేను
జగమంతా నీవై తోచి పరవశించి పోతానమ్మా
నీ ప్రేమ కాసారంలో సేదతీర్చుకుంటానమ్మా ! ॥ చెలీ ॥